REGD. NO. A 18

విడి ప్రతి 0-20 న. పై

శుక్రవారం 1-12-61

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 48

## ఆంధ్రలో 25 సీట్లు అపరిష్కృతం

### కర్నూలు జిల్లా పరిశీలన యింకా పూర్తికాలేదు

ఒక్క కర్నూలుజిల్లా మినహా ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలకు సంబంధించిన కాంగ్రెసు అభ్యర్థుల తుది నిర్ణయం జరిగిపోయిందని; కాని పరిష్కారమైన జిల్లాలలోగూడాదాదాపు 20-25 స్థానాలు యింకా వివాదంలోనే వున్నవని, అవిగూడా ఈరోజు (1తేది) పరిష్కారం కాగలవని ఢిల్లీనుండి మాకుచేరిన వార్తలు తెల్పుతున్నవి. గుంటూరుజిల్లాకు సంబంధించి పుతుంబాక శ్రీరాములు, వేల్పూలు హనుమయ్య పేర్లను త్రిసభ్య సంఘం సూచించిందని, అట్లనే గుడివాడగూడా మార్పున్నదని తెలుస్తున్నది.

# నెల్లూరు, గూడూరు, కనిగిరి అభ్యర్థులమార్పు

## వీటికి కొండయ్య, మునుస్వామి, మౌలాసాహెబు నిర్ణయం

### రాపూరుకు ఏ. సి., సర్వేపల్లికి కోదండరామరెడ్డి

### ఆత్మకూరుకు ఆనం సంజీవరెడ్డి ఖాయం

### మార్కాపురంకు బాలిరెడ్డి

(ఢిల్లీనుండి టెలిఫోన్ వర్తమానం)

ఢిల్లీలో కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం నెల్లూరుకు శ్రీ జి. సి. కొండయ్యను, గూడూరుకు పాతసభ్యుడు శ్రీ మాదరపాక మునుస్వామిని, కనిగిరికి శ్రీ మౌలాసాహెబును నిర్ణయించింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ స్థానాలలో శ్రీ పెనుబోలు సుబ్బయ్యను, శ్రీ పర్రి అదిశేషయ్యను, శ్రీ దేవిరెడ్డి లక్ష్మిరెడ్డిని సూచించివుండినది.

రాపూరుకు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిని, సర్వేపల్లికి శ్రీ వంగల్లు కోదండ రామరెడ్డిని, ఆత్మకూరుకు శ్రీ ఆనం సంజీవరెడ్డిగారల అభ్యర్థిత్వాలను ఖాయం జేసింది. తక్కిన నియోజకవర్గాలలోగూడా రాష్ట్రసంఘ సూచనలనే ఆమోదించింది.

మార్కాపురం పార్లమెంటు నియోజకవర్గానికి శ్రీ చేగిరెడ్డి బాలిరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖాయపరచింది. శ్రీ ఉస్మాన్ ఆలీఖాన్‌కు ఎచ్చట స్థానం చూపబడేది ఈరోజు తెలుస్తుంది.

కాంగ్రెస్ అధ్యక్షునిచే నియమింపబడిన త్రిసభ్య (శ్రీమతి ఇందిరాగాంధి, ధేబర్, నిజలింగప్ప) సంఘం శ్రీ జి. సి. కొండయ్యకు ఆత్మకూరుగాని, నెల్లూరుగాని యివ్వవలసిందిగా సిఫారసు చేసినట్లు, కేంద్ర ఎన్నికల సంఘం, వారికి నెల్లూరు యిచ్చినట్లు తెలుస్తున్నది. ముఖ్యమంత్రి కొండయ్యకు ఆత్మకూరు యివ్వవలసిందిగా పట్టుబట్టలేదని, కాని కేంద్ర ఎన్నికలసంఘంలో కాంగ్రెస్ అధ్యక్షుడే ఆ సూచనను త్రోసివేశాడనిగూడా తెలుస్తున్నది.

కొండయ్య నెల్లూరులో పోటీజేయుటకు అంగీకరించడంలేదట. చివరన ఏమిజరుగుతుందో తెలియదు. కొండయ్య తన ప్రయత్నాన్ని మాత్రం వీడలేదని తాజావార్తలవల్ల తెలుస్తున్నది. అయితే వారికి ఆత్మకూరు యివ్వబడదనేది మాత్రం తేలిపోయింది.

మౌలాసాహెబును జిల్లా కాంగ్రెసు సంఘం కనిగిరికి సూచించివుండినది. రాష్ట్ర కాంగ్రెస్ సంఘం మాత్రం అది మార్చి, శ్రీ దేవిరెడ్డి లక్ష్మిరెడ్డిని నిర్ణయించింది. ఇప్పుడు కేంద్ర ఎన్నికలసంఘం జిల్లా కాంగ్రెస్ సంఘ సూచననే ఖాయపరచింది. కాని మౌలాసాహెబ్ దీనికి మొదట సుముఖుడు కాడు. ఇప్పుడు ఎంతవరకు సిద్ధపడతాడో చూడవలసివున్నది.

దూర్లూరు పేటకు సంబంధించి ముఖ్యమంత్రి ఆక్షేపణ త్రోసివేయబడింది. రాష్ట్ర కాంగ్రెస్ సంఘం సిఫారసు చేసిన శ్రీ పసుపులేటి సిద్దయ్యనాయుడు అభ్యర్థిత్వాన్ని కేంద్రపరిశీలక సంఘము, ఎన్నికసంఘముగూడా ఖాయపరచినవి.

రాష్ట్ర కాంగ్రెస్ సంఘం దర్శికి శ్రీ కాటూరు నారాయణస్వామిని, పొదిలికి శ్రీ డి. వి. రమణారెడ్డిని నిర్ణయించింది. ఆ నిర్ణయాన్ని ఇప్పుడు కేంద్ర ఎన్నికలసంఘం ధృవపరచింది. కాని నారాయణస్వామి తాను దర్శిలో పోటీ చేయబోనని స్పష్టంగా చెప్తున్నాడు. దర్శికి నారాయణస్వామి అంగీకరించనప్పుడు, పొదిలిలో శ్రీ రమణారెడ్డికి కష్టం వుండదంటారు. అందువల్ల యిది తర్వాతైనా మార్పు కెందుకు తప్పదని రాజకీయపరిశీలకుల వూహ.

అభ్యర్థులనిర్ణయ వ్యవహారం పరిసమాప్తమైంది. ఇక పాతవిభేదాలను, పూర్వసంఘటనలను విస్మరించి, కాంగ్రెస్ వాదులందరూ ఏకోన్ముఖంగా ఎన్నికలరంగంలో దిగవలసివున్నది.

## ఎలక్షన్ ముచ్చట్లు

### స్వతంత్ర — కమ్యూనిస్టు సర్దుబాట్లు

జిల్లాలో స్వతంత్రపార్టీ — కమ్యూనిస్టుల మధ్య సర్దుబాట్లుజరుగుతాయా? అన్ని సీట్లలో గాకపోయినా, కొన్నిచోట్ల అయినా వీరిరువురు ఏకం కాగలరనే నమ్మవలసివున్నది.

తాము కమ్యూనిస్టులతోతప్ప తక్కిన అన్ని పార్టీలతో సర్దుబాట్లకు సిద్ధమని ప్రకటించారు స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ మసాని. కాంగ్రెస్ కమ్యూనిస్టు అయిపోయిందని, అందువల్లనే తాము కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తున్నామనేది స్వతంత్రపార్టీ ఆచార్యుడు శ్రీ రాజాజీ నినాదం. కాని ప్రత్యక్ష రాజకీయాలను చూస్తేమాత్రం, వీరి ప్రకటనలు కేవలం ప్రజలకోసమేనని, తమ పార్టీ వారికి కాదని భావించవలసివస్తున్నది. ఈ నాయకుల ప్రకటనలో కనుపించే కమ్యూనిస్టు వ్యతిరేకత, పార్టీ అనుచరులలో కనుపించడంలేదు. వారు కమ్యూనిస్టులతో సర్దుబాట్లకు ఆరాటపడుతున్నారు. రాష్ట్రపార్టీ అధ్యక్షుడంతటివ్యక్తి, వారి సానుభూతి, సహాయాలకు ఎదురుచూస్తున్నాడంటే, యిక రాజాజీ, మసానీల కమ్యూనిస్టు వ్యతిరేక ప్రకటనలను ఏవిధంగా అర్థంచేసుకోవలెనో, పాఠకులే వూహించుకోవచ్చు.

కమ్యూనిస్టులుగూడా, తమకు స్వతంత్రపార్టీ అంటే ప్రబలమైన శత్రువు లేదంటూరు బహిరంగ ప్రకటనలలో. కాని ఆచరణలో మాత్రం వీరూ స్వతంత్రపార్టీతో సర్దుబాట్లకు సిద్ధమవుతున్నారు. అయితే ఈ విషయంలో ఈ పార్టీలో అభిప్రాయభేదాలున్నట్లున్నది. సర్దుబాట్లకు సుముఖులుకొందరు, ప్రతికూలురు కొందరు కనబడుతున్నారు. అనుచరులలో మాత్రం అధిక సంఖ్యాకులు స్వతంత్రపార్టీతో పెయ్యానికి తీవ్ర వ్యతిరేకులని స్పష్టంగా గోచరిస్తున్నది.

వీరి సర్దుబాట్లు అంతరంగికంగా వుంటాయేగాని, బహిరంగంగా వుండవు. వేదికలమీద ఒకరిని బలపరచుకుంటూ ఒకరు చెప్పరు. అలా చెప్పకుంటే సర్దుబాట్లవల్ల చేకూరగల

—కొరవ ౬-వ పేజీలో

పైలట్ పేనా ఉచితం

****** మంచి అవకాశము ******

నిర్మల గిఫ్ట్ కూపన్లు పొందండి

నిర్మల స్పెషల్ కాఫీపొడి ప్యాకెట్లు మూడు సైజులలో గిఫ్ట్ కూపన్లు వేయబడును. కనుక వాడుకదార్లు ఈ క్రిందివిధముగా కూపన్లు ఇచ్చిన వారికి ఒక యిండియన్ పైలట్ పేనాగాని లేక యిండియన్ యెవరెడి బ్యాటరీలైటు (2 సెల్సులతో వున్నది) గాని ఉచితముగా ఇవ్వబడును.

| | | |
|---|---|---|
| 400 గ్రాము | కూపన్లు | 25 |
| 200 | ,, | 50 |
| 100 | ,, | 100 |

యీప్రకారం కూపన్లు యీ క్రింది అడ్రసుకు పంపవచ్చును.

గ్రాము : నిర్మల ఫోన్ : 280

నిర్మల కాఫీ వర్క్సు

లంకురోడ్డు—నెల్లూరు

# ఇదీ లోకవృత్తం

లోకసంచారి

## ★ మీనన్ ఖండనకంటే సానుభూతికి పాత్రుడు!
## ★ గిజెంగాకు రష్యావారిసాయం ఏమైనావుందా?
## ★ బెర్లిన్‌సమస్య తాత్కాలిక పరిష్కార సూచనలు
## ★ నాజర్-టిటో-నెహ్రూ కెయిరో సంప్రతింపులు

అధికస్య అధికం ఫలం అని ఎరిగిటి చైనా నేతల నమ్మకం. కావున మన సరిహద్దున మరింత స్థలాన్ని చైనా దళాలు ఆక్రమించుకున్నవి. ఐనప్పటికీ 'మన కూ వారికి ప్రత్యేక వైరుధ్యమేమీ లేదు' మన మీనన్ పరిభాషలో. అందుకనే కాబోలు కెన్నెడీ-మీనన్ సంభాషణ సమయం అసలు చర్చనీయాంశములు వచ్చేసరికే ముగిసిపోయింది.

దురాక్రమణ చేసినవారితో వైరుధ్యం లేని రక్షణమంత్రి ప్రపంచంలో అపూర్వ దృశ్యం. శత్రువును ద్వేషించరాదని గాంధీ మనకు నేర్పెను. మనల్ని బానిసలుగా చేసిన ఆంగ్లేయులను మనం ద్వేషించలేదు. ఇక, ఇప్పుడు, చైనావారిని మనం ద్వేషించెదమా?

కాని, నాడు ఆంగ్లేయులపై వైరుధ్యాన్ని తప్పక సాధించి గెల్చినాము. ఈ నాడూ దురాక్రమణను వైరుధ్యంచేత ఎదుర్కొని, ఎదటివారిని ఆవలకు నెట్టివేయక తప్పదు.

గొర్రెపాటు చేతనా ఏమి, ఈ మీనన్ అలవాటుగా పొరపాటును తల్కెదం? ఇది ఏమి ఖర్మ కాదా! ఖండనకంటె మీనన్ సానుభూతికి పాత్రుడు.

◆ ◆ ◆

గిజెంగా కాంగోలో ఇటాలియన్ వైమానికులను చంపించిన అపరాధి కాడని ఐరాస విచారణ కర్తలు తెలియజేసినారట. అదే నిజమైతే, గతవారం ఈ శీర్షికలో గిజెంగాపై మేము గావించిన వ్యాఖ్యను పాఠకులు విస్మృత్యము చేయవలెనని ప్రార్థన.

అదట్లుండనీయండి. ఈ సమయంలో స్వతంత్రతాపుటాను గిజెంగా ఎందుకుగాను ఎగురవేసినట్లు? కటాంగాయణం ముగియగానే అదొలా తనమీదకు వస్తాదని భయపడి గిజెంగా యిప్పుడే తిరిగిపోయెనా? అట్లనుకున్నా, ఈ చర్య అతనిని రక్షించలేదు. తన భయాన్ని, భావాన్ని స్పష్టంగా ప్రకటించి ఐరాసద్వారా రక్షణపొంది కాంగో కేంద్ర ప్రభుత్వాన్ని మరింత నిర్దుష్టం చేసేందుకు అతడు యత్నించవలెను. అంతేగాని, ఈ సమయంలో అతడు తిరిగిపోవడం కాంగో భవిష్యత్తుకు ఎంతమాత్రం మంచిది గాదు.

నూతన ఐరాస ప్రధాన కార్యదర్శికి రష్యా-అమెరికా ఉభయుల బలమిస్తే, కాంగోలో శాంతి ఏర్పడుతుంది. వెలుపలి నుంచి వచ్చిన విమానాలను, ఆయుధాలను ఢీకొని వాటిని నిర్వీర్యం చేయడానికి ఐరాస శక్తులకు కాంగోలో మంచి సహాయం అందవలెనని అమెరికా అన్నది. కాని, ఇది కటాంగాయణాన్ని నిర్మూలించేసే క్రియాత్మకంనుంచి దృష్టి సారించవమర్యేటట్లయితే, అట్టి చర్యను "వీటో" చేయునట్లు రష్యా ప్రకటించింది. దీని తాత్పర్యం సరిగా బోధపడలేదు.

వెలుపలినుంచి వచ్చిన విమానాలు, ఆయుధాలే కటాంగాయణానికి అండ. వాటిని నిర్వీర్యం చేస్తేనే కటాంగాయణం అంతమవుతుంది. గిజెంగా తమ స్వతంత్ర పత్తాకు రష్యావారి అంతరంగిక సాయం ఏమైనా వుందా?

◆ ◆ ◆

బెర్లిన్ సమస్య తాత్కాలికంగా పరిష్కారమయ్యే సూచనలు కన్పిస్తున్నవి. పాశ్చాత్యరాజ్యాల దృష్ట్యా ఈ సమస్య ప్రాధాన్యాన్ని, ఒక వ్యాఖ్యాత నిశితంగా విమర్శించి చిత్రించినారు. పాఠకులు శ్రద్ధగా దీనిని గమనించుదురుగాక! అప్పుడే వారికి ఇంత హడావిడి బెర్లిన్ సమస్యపై ఎందుకు జరిగిందీ అర్థమవుతుంది.

1952 మార్చి 10న స్టాలిన్ ఒక పత్రాన్ని జర్మనీకందజేసెను. అది మొదలు మూడేండ్ల వరకు దానిననుసరించి పత్రవ్యవహారం, సంప్రదింపు జరిగింది. అందులోని అంశాన్ని జర్మన్లకు వీలైనంత రుచికరంగా వుండేట్లు చేయడానికి రష్యన్లు ప్రయత్నించినారు. రష్యా పత్రాన్ని నిరాకరించారు. అంతకంటె పైకి తక్కువ ఆకర్షణీయంగా కన్పించిన పాశ్చాత్య రాజ్యాల పత్రాన్ని ఆమోదించారు.

ఎందుకోసం వారీ త్యాగం చేశారు? తాత్కాలికంగా జర్మన్లు పాశ్చాత్యులతో వుండదలచుకున్నారు. అమెరికన్ అటంబాంబులను అనుభవించిన జపాన్ అమెరికాతో కడకు అమిత సన్నిహితమైపోయినట్లు. (అందుకనే గదా జపాన్‌లో ఐసెన్‌హోవర్ రాకకు అభ్యంతరం ఒక ఉద్యమంగా బయలుదేరినపుడు అమెరికన్లు సంభ్రమాశ్చర్యాలకు లోనైనది!)

రష్యా పత్రమిచ్చిన వరదానం: 'జర్మనీ తటస్థంగా వుండవలెను. ఈ షరతు జర్మన్లకు అంగీకారమైతే, అఖండ జర్మనీరాజ్యం పునఃస్థాపితమవుతుంది.' పాశ్చాత్యుల పిలుపు: 'మనం మనం అంతా ఒకటి. కలిసి కృషిచేద్దాం పదండి. జర్మనీ నేడు కాకుంటే రేపు ఏకం కాదా?'

జర్మన్లకు కైజర్, హిట్లర్ వంటివారి పిలుపులు ప్రధమంగా వినిపిస్తవి. అవి కాకపోతే, పాశ్చాత్యరాజ్యాల పిలుపే వినిపిస్తుంది గాని రష్యన్ల ప్రేరణ జర్మన్లను అంటదు. జర్మనీలో మార్క్సు అభిప్రాయం ప్రకారం కమ్యూనిస్టు విప్లవం రావలసివుండెను; అట్టి జర్మనీలో, ఆ సీమప్రజలకు అత్యంత ప్రియమైన అఖండ జర్మనీస్థాపన తక్షణం జరిగే వాగ్దానాన్ని రష్యన్లు చేసినా, ఆ కమ్యూనిస్టు రాజ్యపు ఆహ్వానం హృదయాన్ని తాకలేదు. మనమంతా ఒకటిగదా అనే పాశ్చాత్యుల ఆప్యాయమైనమాటే జర్మన్లకు రుచించినది.

ఆ ప్రకారంగానే జర్మన్లు పాశ్చాత్యుల పక్షాన చేరినారు. 1954 అక్టోబర్ మాసంలో పారిస్ నగరంలో ఈ కలయిక ఒక అగ్రిమెంటురూపం దాల్చినది. దానిలోనిఅంశాలు: 1. అఖండ జర్మనీస్థాపనకు జర్మన్లు బలప్రయోగం చేయరాదు. 2. అఖండ జర్మనీస్థాపన తమ కార్యంగా చేయుంది పాశ్చాత్యరాజ్యాలు సర్వ రాజనైతిక మార్గాలద్వారా దానిని సాధించగలవు. 3. ఈలోగా జర్మనీ విభజనను పాశ్చాత్యులు ఆమోదించరు, గుర్తించరు. 4. జర్మనీ ప్రభుత్వమంటే ప్రస్తుతానికి తమ దృష్టిలో బాన్ నగరం రాజధానిగాగల ప్రభుత్వమే (బాన్ ప్రభుత్వాన్నే మనం పశ్చిమ జర్మనీప్రభుత్వం అని వ్యవహరించేది.)

జర్మన్లు తమమాటను చెల్లించుకున్నారు. అన్నివిధాలా పాశ్చాత్యులకు అండగా [illegible] నిల్చినారు. కాని వారి మిత్రమండలి [illegible] చేస్తున్నదేమిటి?

—కొరవ 12.వ పేజీలో


THE CANARA BANKING CORPORATION Ltd.,

(Estd : 1906) (Regd , Office : UDIPI; S. I.)

Administrative Office : MANGALORE-1.

(A SCHEDULED BANK)

# కార్పొరేషన్ బ్యాంకు

డిపాజిట్లమీద యీ క్రింద పేర్కొనిన వడ్డీరేట్లిచ్చుటకు సంసిద్ధముగావుంది

| టరమ్ డిపాజిట్లు:- | | | ఏడాదికి నూటికి:- |
|---|---|---|---|
| 3 రోజులకు | అపైన | 30 రోజులకు | 3½ |
| 31 రోజులకు | ,, | 60 రోజులకు | 3¾ |
| 61 రోజులకు | ,, | 90 రోజులకు | 4 |
| 91 రోజులకు | ,, | 12 నెలలలోగా | 4¼ |
| 12 నెలలకు | ,, | 24 నెలలలోగా | 4½ |
| 24 నెలలకు | ,, | 48 నెలలలోగా | 4¾ |
| 48 నెలలకు | ,, | 60 నెలలలోగా | 5 |
| 60 నెలలకు | ,, | | 5¼ |
| 5 సంవత్సరాల వజ్రోత్సవ డిపాజిట్లకు: | | | 5¼ |
| సేవింగ్సు బ్యాంకు అకౌంట్లు: | | | 3 |

ఇంకా ఇతర వివరాలకు,

ఆంధ్రప్రదేశ్‌లోని మా బ్యాంకి యీ క్రింది బ్రాంచీలను కలసికోండి.

చిత్తూరు * రాయదుర్గ్ * ఆదోని * హైదరాబాద్ * సికింద్రాబాద్ *
నెల్లూరు * కడప * ప్రొద్దుటూరు * నంద్యాల * తాడిపత్రి * చీరాల.

## ది కెనరా బ్యాంకింగు కార్పొరేషన్

లిమిటెడ్

(స్థాపితము : 1906) (రిజిస్టర్డు అఫీసు : ఉడిపి, సౌత్ఇండియా.)

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు : మంగళూరు-1.

(షెడ్యూల్డు బ్యాంకు)

